ప్రజాశక్తి

గురువారం 25 జనవరి 2024 8 పేజీలు




గుంటూరు పల్నాడు

ఎగబాకుతున్న బియ్యం

- ఏడాదిలో కిలోకు ధర రూ.15 పెంపు
- దిగుబడి లేదనే సాకుతో పెంపుదల
- ఒక్కో కుటుంబంపై ఏడాదికి రూ.5 వేల వరకూ భారం

ప్రజాశక్తి-గుంటూరు



బియ్యం ధరలు రోజురోజూకూ పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం వీటి ధరలను నియంత్రించకపోవటంతో సామాన్యులు పెరిగిన ధరలతో అల్లాడుతున్నారు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు పెరుగుదలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పుడు బియ్యం ధరలూ పెరుగుతుండటంతో సామాన్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గతంలో జిఎస్‌టి పేరుతో బియ్యం ధరలు పెంచితే ఇటీవల మిచౌంగ్ తుపాను పేరుతో మరోసారి పెంచారు. మొత్తంగా ఏడాది కాలంలో హోల్‌సేల్ మార్కెట్‌లో కిలోకురూ.15ల వరకూ పెరిగింది. ఇటీవల మిచౌంగ్ తుపాను వల్ల పంట దిగుబడి తగ్గిందని, ధాన్యం సరఫరా లేదని అందువల్ల ధరలు పెరిగాయని మిల్లర్లు, వ్యాపారులు అంటున్నారు. బియ్యం ధరలు పెరగటం వల్ల ప్రతి కుటుంబంపై నెలకు రూ.400, ఏడాదికి సుమారుగా రూ.5వేలు అదనపు భారం పడుంతోంది. ఈ పెరుగుదల ఇంతటితో ఆగకుండా రానున్న రోజుల్లో మరింతగా ధరలు పెంచే అవకాశం లేకపోలేదని వ్యాపార వర్గాలు అంటున్నాయి.

జిల్లాలో ప్రజలు ఎక్కువగా సోనా మసూరి, బిపిటి, హెచ్‌ఎంటి బియ్యం రకాలు వినియోగిస్తారు. దాదాపు ఏడాది కాలంలోనే వీటి ధరలు భారీగా పెంచేశారు. గతేడాది సోనా మసూరి కిలో రూ.44లు ఉంటే ఇప్పుడు రూ.60లు వసూలు చేస్తున్నారు. బిపిటి రూ.40లు ఉంటే ఇప్పుడు రూ.56లు ఉంది. హెచ్‌ఎంటి స్టీమ్ రూ.44ల నుండి రూ.61లకు, బిపిటి స్టీమ్ రూ.38 నుండి రూ.50లకు పెరిగింది. హోల్‌సేల్ మార్కెట్‌లోనే ధరలు ఈ విధంగా ఉంటే రిటైల్ మార్కెట్‌లో వీటి ధరలు మరింత పెంచేశారు. కిలోరూ.70కుపైగా వసూలు చేస్తున్నారు. బియ్యం ధరల పెరుగుదల వల్ల ప్రజలపై ప్రత్యక్షంగా భారం పడటంటంతోపాటు, పరోక్షంగా హోటల్స్‌లోనూ ఆహారం ధరలు పెంచేశారు. అదేమంటే బియ్యం ధరలు పెరిగాయని హోటల్ నిర్వాహకులు అంటున్నారు.

మిచౌంగ్ తుపాను వల్ల ఈ ఏడాది వరిలో దిగుబడి కొంత మేర తగ్గింది. పల్నాడు జిల్లాలో నాగార్జున సాగర్ కుడి కాల్వకు సాగునీరు విడుదల చేయకపోవటంతో ఈ ఏడాది ఆయకట్టు పరిధిలో వరి సాగు తగ్గింది. గుంటూరు జిల్లాలోనూ సాధారణం కంటే సాగు తగ్గింది. ఈ ప్రభావం దిగుబడిపై పడింది. గుంటూరు జిల్లాలో 166,190 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా, 138,615 ఎకరాల్లోనే వరిసాగు చేశారు. అయితే మిచౌంత్ తుపాను వల్ల సుమారు 26 65 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దీంతో ఎకరాకు దాదాపు 40 బస్తాలు పండాల్సి ఉంటే 30 బస్తాలకు దిగుబడి తగ్గింది. అటు సాగు విస్తీర్ణం తగ్గటం, తుపాను ప్రభావం రెండూ దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపింది. దీంతో వ్యాపారులు ఇదే సాకుగా చూపి రేట్లు పెంచేశారు. తుపాను సంభవించిన నెలలోనే బియ్యం ధర కిలోకు దాదాపు రూ.5 పెంచారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని బియ్యం ధరలు నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.



గుంటూరులో నిరసన ర్యాలీలో ఉపాధ్యాయులు

బకాయిలు చెల్లించకపోవటం దుర్మార్గం

యుటిఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు, నరసరావుపేటలో నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి-గుంటూరు , పల్నాడు

ఉపాధ్యాయులు, ఉద్యోగులు కుటుంబ అవసరాల కోసం దాచుకున్న పొదుపు సొమ్మును ఏళ్ల తరబడి చెల్లించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించటం తగదని యుటిఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఎఫ్, ఏపీ జిఎల్ఐ, పీఆర్సీ, ఇఎల్, డిఎల పెండింగ్ బకాయిలు రూ.18 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని, 30 శాతం ఐఆర్‌తో పాటు కొత్త పీఆర్సీ విధి విధానాలు రూపొందించాలని కోరారు. ఈ మేరకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు, నరసరావుపేటలో బుధవారం నిరసన ప్రదర్శనలు చేశారు. ఇందులో భాగంగా గుంటూరులోని శంకర్ విలాస్ సెంటర్ నుండి లాడ్జి సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లరిబ్బన్లతో కొవ్వొత్తులతో ప్రభుత్వానికి నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని యుటిఎఫ్ కార్యాలయం నుండి డిఇఒ కార్యాలయం వదకూ ద్విచక్ర వాహన ర్యాలీ చేశారు. మార్గం మధ్యలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షులు ఎ ఎ న్ . కు సుం వుకు వూ రి , గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన ▶ 2లో



నరసరావుపేటలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

ఎమ్మెల్యే అనుచరుల నుండి ప్రాణహాని

- విజయసాయిరెడ్డికి వైసికికి అధికార పార్టీకి చెందిన వ్యక్తి వీడియో సందేశం
- భూమి విషయంలో వివాదంపై ఆరోపణలు

6లో



తన వద్దకు వచ్చిన వారిలో మాట్లాడుతున్న శ్రీకృష్ణదేవరాయలు

ఇరు పార్టీ నేతల క్యూ

లావు శ్రీకృష్ణదేవరాయలు వద్దకు వైసిపి, టిపిపి ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎంపి పదవికి, వైసిపి సభ్యత్వానికి రాజీనామా చేసిన లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం నరసరావుపేట ఎన్జీవో కాలనీలోని పార్లమెంటు కార్యాలయానికి వచ్చారు. ఆయన్ను అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసేందుకు కలవగా వీరిలో ఎక్కువగా టిడిపికి చెందిన వారుండడం గమనార్హం. టిడిపి తరుపున ఇదే స్థానం నుండి పోటీ చేస్తే గెలుస్తారని పలువురు నాయకులు ▶ 2లో



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, డిఎంఅండ్‌హెచ్‌ఒ

అవకాశం ఇస్తే ఉన్నతస్థాయికి ఆడపిల్లలు

జాతీయ బాలికా దినోత్సవం ర్యాలీలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక నగరంపాలెంలోని స్టాల్ గరల్స్ హైస్కూల్ బాలికలు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ అవకాశం ఇస్తే ఆడపిల్లలు ఎంతో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. పౌష్టికాహారం, క్రమం తప్పకుండా ఇవ్వడం ద్వారా వారు రక్తహీనతకు లోనుకాకుండా చూడాలని, ప్రతి గురువారం ఐరన్ మాత్రలు తప్పకుండా తీసుకోవాలని చెప్పారు. అవసరమైతే పాఠశాలల్లోనే వైద్యశిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎన్‌సిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణబాబు, డిఐఒ డాక్టర్ కె.వి.సుబ్బరాజు, డిఎన్ఎంఒ డాక్టర్ లక్ష్మానాయక్, డెమో జయప్రసాద్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ ఇస్మాయిల్, లీగల్ కన్సల్టెంట్ వాణి, హెచ్‌ఎం అనంతకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

27 నుండి ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-గుంటూరు

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద లబ్ధిదారులకు అందించిన ఇంటి పట్టాలను జనవరి 27వ తేది నుండి రిజిస్ట్రేషన్లు చేపట్టాలని అధికారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు అందించిన ఇంటి పట్టాలను గ్రామ, వార్డు సచివాలయాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టేందుకు విఆర్‌ఓలు, పంచాయితీ సెక్రెటరీలు, డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సును కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జెసితోపాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్వాతి, డీఆర్‌ఓ కే.చంద్రశేఖరరావు, గుంటూరు ఆర్డీఓ శ్రీఖర్, జిల్లా రిజిస్ట్రార్ జి.లక్ష్మీ వివరించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా చేపట్టాలని జెసి అన్నారు. సదస్సులో జిల్లా పంచాయితీ అధికారి కె.శ్రీదేవి, జిఎంసి సిటీ ప్లానర్ ప్రదీప్, సబ్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

కొండవీడు కోటపై ఓటరు దినోత్సవం

ప్రజాశక్తి - యడ్లపాడు

కోడవీడు కోటను పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్ బుధవారం సందర్శించారు. ట్రెక్కింగ్ చేసిన కలెక్టర్ అనంతరం 14వ జాతీయ ఓటరు దినోత్సవ బ్యానర్‌ను ప్రదర్శించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కొండవీటికోటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు, కొండవీటి కోట అభివృద్ధి కమిటీ ప్రతినిధి కె.శివారెడ్డి పాల్గొన్నారు.





ఐజిని కలిసిన నూతన సిఐలు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు రేంజ్ పరిధిలో ఎస్సై నుండి సిఐలుగా ప్రమోషన్లు పొందిన పలువురు సిఐలు బుధవారం గుంటూరు రేంజ్ ఐజి పాలరాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. సమర్థవంతంగా విధులు నిర్వహించాలని వీరికి ఐజి సూచించారు.



హోరాహోరీగా క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - మంగళగిరి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (భోగి ఎస్టేట్స్)లో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. 16వ రోజైన బుధవారం ఫ్యాక్టరీ సీసీ జూనియర్స్ - లోకల్ లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో లోకల్ లెవెన్ విజయం సాధించింది. డీజే 2023 - ఫ్యాక్టరీ సీసీ మధ్య మ్యాచ్‌లో డీజే 2023 గెలుపొందింది. వడ్డేశ్వరం లెవెన్ వారియర్స్ - యూసీ లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో యూసీ లెవన్ జట్టు, ఆంధ్ర బుల్లెట్స్ - రైడర్స్ లెవెన్ మధ్య మ్యాచ్‌లో రైడర్స్ లెవెన్ జట్టు గెలుపొందగా బాషా 786 - తాడేపల్లి థండర్స్ మధ్య మ్యాచ్‌లో బాషా 786 జట్టు విజేతగా నిలిచింది. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. సిక్స్ కొట్టిన ప్రతి క్రీడాకారుడికి రూ.వెయ్యి బహుమతిని జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో అందజేశారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 2 లక్షలను నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మాలపాటి పుల్లయ్య చౌదరి... ద్వితీయ బహుమతి రూ.లక్షను సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య... తృతీయ బహుమతి రూ.50 వేలను యర్రబాలెం టిడిపి గ్రామ కమిటీ ఆర్థిక సహకారంతో అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఐటిఎ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియన్ టుబాకో అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ బుధవారం స్థానిక జిటి రోడ్డులోని ఐటిఎ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో 2024- 25 సంవత్సరానికి అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.శ్యామ్‌సుందర్, ఉపాధ్యక్షులుగా యం.డి.ముస్తఫా, కె.బి.యం.యం.కృష్ణ, యం.రమేష్‌బాబు, ఆర్.జీవన్, ఆర్.వి.ప్రవీణ్‌కుమార్, హానరబుల్ సెక్రెటరీగా వై.ఎ.చౌదరి, జాయింట్ సెక్రెటరీగా ఎస్.కె.మెహ్మద్ యం.సుభాని, ఎస్‌కె.అబ్దుల్ కర్నుమా, యం.వెంకట సాయినాథ్, కె.రామకృష్ణమూర్తి, పి.జయకుమార్, ట్రెజరర్‌గా గుత్తా వాసుబాబు ఎన్నికయ్యారు.

ఆస్తికోసం వేధింపులపై కేసు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన మహిళను ఆస్తికోసం మనవుడు, మరికొందరితో కలిసి వేధిస్తున్న ఘటనపై కేసు నమోదైంది. పట్టణ టు టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం గంగానమ్మ పేటకు చెందిన సుబ్బలక్ష్మికి మనవడు విజయ భాస్కర్ వేధింపులు ఎక్కువయ్యాయి. ఓ మహిళతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్న విజయభాస్కర్, ఆమెతోపాటు ఆమె బంధువులతో జత కట్టి ఆస్తికోసం సుబ్బలక్ష్మిని వేధిస్తున్నారు. సుబ్బలక్ష్మి ఎంత చెప్పినా వినకపోగా, వేధింపులు తారాస్థాయికి చేరడంతో ఆమె పోలీసులు ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి వాహన ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి



మాట్లాడుతున్న శివశంకరరావు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీ రిపబ్లిక్ డే సందర్భంగా జరిగే ట్రాక్టర్లు, బైక్ ర్యాలీలను జయప్రదం చేయాలని రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. రాజధాని డివిజన్ కమిటీ సమావేశం జగదీశ్వరరెడ్డి అధ్యక్షతన ఉండవల్లిలోని రైతు సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ట్రాక్టర్, బైక్ ర్యాలీ శుక్రవారం ప్రాతూరు క్రాస్‌రోడ్డు నుంచి బయల్దేరి చిర్రావూరు, కుంచనపల్లి, మెల్లెంపూడి, గుండిమెడ, కొలనుకొండ, వడ్డేశ్వరం, తాడేపల్లి పట్టణంలో జరుగుతుందని శివశంకరరావు చెప్పారు. ర్యాలీ ఉద్దేశాన్ని వివరిస్తూ రైతు పండించిన పంటకు 50 శాతం బోనస్ కలిపి ఇవ్వాలన్నారు. రైతేరాజు అనేది ప్రకటనలకే పరిమితం అవుతోందని, పాలక పార్టీలు రైతాంగాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఏడాడిపాటు రైతులు చేసిన పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు ఎస్‌కె పీరూసాహెబ్ పాల్గొన్నారు.

యువతలో క్రీడా నైపుణ్యాలను పెంచడానికి ఆడుదాం ఆంధ్ర

ప్రజాశక్తి - తాడికొండ



యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడానికి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మచిలీపట్నం పోర్టు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ అన్నారు. బుధవారం స్థానిక సత్యసాయి హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు ఎలాంటి వసతులు లేకపోవడంతో ఎంతోమంది ప్రతిభ కలిగిన యువకులు మరుగున పడిపోయారని, అలాంటి మెరుగైన క్రీడాకారుల్లోని ప్రతిభను బయటకు తీసి వారిలోని క్రీడా నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా రాష్ట్ర, జాతీయస్థాయిలో వారికి మంచి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించడంతోపాటు దేహదారుడ్యాన్ని పెంపొందించవచ్చని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.సుధాకర్, ఎంపిడిఒ ఎ.దీప్తి, వైసిపి మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ యు.వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు కె.రామచంద్రరావు, బి.పున్నారావు, ఎం.రత్నకుమారి పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకపోవటం దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారధి మాట్లాడుతూ ఇవ్వాల్సిన డిఎలు తొక్కిపెట్టి, చెల్లించిన ఐఆర్ కూడా తిరిగి కట్టించుకున్న ఈ ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన సరెండర్ లీవులు, పిఎఫ్, ఎపిజిఎల్ఐ సేవింగ్ సొమ్ము చెల్లించకపోవటం దుర్మార్గమన్నారు. కొత్త పిఆర్‌సి విధి విధానాలను వెంటనే ప్రకటించాలని, ఈలోగా ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయుల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయలేదని విమర్శించారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేసి పాఠశాల విద్యను బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ఆర్థికంగా బలంగా ఉందని అసెంబ్లీలో చెబుతున్న సిఎం ఉపాధ్యాయులకు మొండిచేయి చూపడం సరికాదని విమర్శించారు. సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న ఉపాధ్యాయులపై నిర్బంధానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈనెల 28న రాజమండ్రిలో భారీ సదస్సుకు అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి పాత పెన్షన్‌పై వారి నిర్ణయాలను ప్రకటించాలని కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, కె.సాంబశివరావు, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందయ్య, టి.ఆంజనేయులు, అడవి శ్రీనివాసరావు, యు.రాజశేఖర్‌రావు, కె.కేదార్నాధ్, జి.వి.ధనలక్ష్మి, కె.ప్రేమ్‌కుమార్, ఎం.కోటిరెడ్డి పాల్గొన్నారు. నరసరావుపేటలో నాయకులు ఎం.మోహన్‌రావు, ఎ.భాగేశ్వరిదేవి, జె.వాల్యానాయక్, రవిబాబు, అజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ప్రకాశరావు, తిరుపతి స్వామి, ఆయేషా సుల్తానా, ఉష, సౌరి రాణి, సుందరరావు, నర్సింహారెడ్డి 400 మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇరు పార్టీ నేతల క్యూ

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకృష్ణదేవరాయలు వద్ద ప్రస్తావించారు. మరోవైపు ఏ నిర్ణయం తీసుకున్నా మీవెంటే ఉంటామని వైసిపికి చెందినవారూ చెబుతున్నారు. శ్రీకృష్ణదేవరాయలు ప్రభావం బలంగానే ఉంటుందని పలువురు నాయకులు చెబుతున్నారు. అయితే ఆయన మాత్రం అందర్నీ కలిసి మాట్లాడారేగాని భవిష్యత్ కార్యాచరణపై మాత్రం ఏమీ చెప్పలేదని తెలిసింది.

కుట్టు మిషన్లు, తైవాన్ పంపులు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



ప్రాతూరులో టిడిపి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు, రైతులకు రెండు బ్యాటరీ తైవాన్ పంపులు, రెండు ఫోర్స్ స్పేర్స్ పంపులను టిడిపి పాతూరు గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో మహిళలు, వృత్తిదారులను ఆదుకునేందుకు కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో లోకేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కె.శేషు, ప్రాతురు గ్రామ జనసేన అధ్యక్షులు అభిషేక్ నందా, నాయకులు ఎం.వైష్ణవి, బి.కృష్ణ వందన, పి.రాజేష్, పి.నరసింహారావు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



దార్శనికుడు అంబేద్కర్

అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు

మంత్రి రజిని శంకుస్థాపన

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

పరిపాలన ఎలా ఉండాలో, ప్రజాస్వామ్యం ఎలా పనిచేయాలో ముందే ఊహించి చెప్పిన గొప్ప దార్శినికుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని అన్నారు. కొరిటెపాడు సెంటర్‌లో అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు మంత్రి రజిని బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. సాయంత్రం 22వ వార్డు, శ్రీనివాసరావుపేట, ఐటీసీ సమీపలోని వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద నుంచి మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రికి స్థానికులు టపాసులు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మంత్రి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైపిపి వెంటే నడవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మేయర్ కావటి శివ నాగమనోహర్ నాయుడు పాల్గొన్నారు.

మార్గదర్శకాల ప్రకారం టిడిఆర్ బాండ్లు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం టిడిఆర్ బాండ్ల మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. బుధవారం ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్(టిడిఆర్) బాండ్ల జారీ పరిశీలనా కమిటీ సమావేశం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టిడిఆర్ బాండ్ల పంపిణీ పారదర్శకంగా జరిగేలా జిఎంసి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలతో ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసిందని, కమిటి నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు బాండ్లు పంపిణీకి పట్టణ ప్రణాళిక విభాగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిఎంసి పరిధిలో పెద్ద పలకలూరు రోడ్డు, కుగ్లర్ హాస్పటల్ రోడ్డు, ఏటి అగ్రహారం రోడ్డు, తారకరామ నగర్, మొండిగేటు, నందివెలుగు రోడ్ తదితర ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, పైప్‌లైన్ పనులు జరిగిన చోట టిడిఆర్ బాండ్లు ఇవ్వాల్సి ఉందన్నారు. బుధవారం జరిగిన కమిటీ సమావేశంలో అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు చర్చించారన్నారు. సమావేశంలో జిఎంసి అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ మహాపాత్రో, ఏసిపి అజయ్‌కుమార్, మురళి, తహసిల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

వైసిపి విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో వైయస్సార్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి వైసిపి కార్యకర్తలు కషి చేయాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. బుధవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన మంగళగిరి మండల రూరల్ గ్రామాల వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రూరల్ పార్టీ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్ష వహించారు. వైఎస్ఆర్సిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి మాట్లాడుతూ మంగళగిరి అసెంబ్లీ సీటు బీసీలదని ఇక్కడ లోకేష్ పోటీ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో లోకేషన్ ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు డి వేమారెడ్డి, కే బసవరాజు, పి కష్ణవేణి, పి శ్యాంబాబు, కే ఉదయ భాస్కరరావు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. **237/2023**
బిట్వీన్ :
చక్క శంకర్రావు ....వాది
మరియు
వంకాయల జయంతిదేవి ... ప్రతివాది
ప్రతివాది :
వంకాయల జయంతిదేవి, భర్త: మురళి గోపాలకృష్ణా, డోర్ నెం. 11-34,35, ఓల్డ్ ఎస్‌బిఐ స్ట్రీట్, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీ పై దావా వేసివుండుట వలన మీరు స్వతహాగా గానీ, లేక మీతరఫు న్యాయవాది ద్వారా గానీ ది. 20-02-2024 న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచవలసినది. లేనియెడల మీకు పరోక్షముగా దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకోగలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయటమైనది.

ఆర్.సాంబశివరావు,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : **94404 38199.**

పొలం డాక్యుమెంట్ పోయినది

గుంటూరుజిల్లా, మేడికొండూరు మండలం, డోకిపర్రు(రెడ్డిపాలెం)కు చెందిన కందుల పోలమ్మ భర్త కందుల సుబ్బారావు లకు చెందిన వ్యవసాయభూమి డాక్యుమెంటు పోయినది. డోకిపర్రు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 141ఎలో 2 ఎకరాల 42 సెంట్లు, సర్వే నెంబర్లు 177-1లో 4 సెంట్లు, 177-3లో 21 సెంట్లు, 179- 3లో 27 సెంట్లు, అన్ని సర్వే నెంబర్లు వెరశి మొత్తం వ్యవసాయభూమి విస్తీర్ణం 2 ఎకరాల 94 సెంట్లు పొలానికి సంబంధించి ఒకే డాక్యుమెంట్ పోయినది. 21.11.2023 తేదీన డోకిపర్రు నుండి బుల్లెట్ పైన మేడికొండూరు వెళుతుండగా జారిపడిపోయాయి. దొరికిన వారు క్రింది అడ్రస్ లో సంప్రదించగలరు.

కందుల సిద్దయ్య, డోకిపర్రు సెల్ :7989399427

సవరణ ప్రకటన

ది.24-1-2024 తేదీన ప్రచురించబడిన వ్యవసాయభూమి డాక్యుమెంట్ పోయిన ప్రకటనలో సర్వే నెంబర్ 115 బి1, విస్తీర్ణం 2 ఎకరాల 42 సెంట్లుగా తప్పుపడింది. గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, డోకిపర్రు (రెడ్డిపాలెం)కు చెందిన కందుల పోలమ్మ భర్త కందుల సుబ్బారావులకు చెందిన వ్యవసాయభూమి డాక్యుమెంటు పోయినది. డోకిపర్రు గ్రామ రెవెన్యూ పరిధిలోని సరియైన సర్వేనెంబర్‌గా గుర్తించారు. నెంబర్ 141ఎ లో 2 ఎకరాల 42 సెంట్లు, సర్వే నెంబర్లు 177- 1 లో 4సెంట్లు,177- 3లో 21సెంట్లు,179- 3లో 27 సెంట్లు, సరి అయిన సర్వే నెంబర్లుగా గుర్తించడం జరిగింది.

కందుల సిద్దయ్య,
డోకిపర్రు సెల్ :7989399427

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. **1705/2023**
ఇన్ ఓ.యస్. నెం. **231/2017**
బిట్వీన్ :
నల్లమోతు అశోక్‌బాబు అశోక్ వగైరా ... పిటీషనర్లు / వాదులు
వర్సెస్
నల్లమోతు వెంకటేశ్వర్లు (డైడ్) వగైరాలు .... రెస్పాండెంట్లు / ప్రతివాదులు
పేపరు నోటీసు
టు :
1) నల్లమోతు జయరావు, తండ్రి : వెంకటేశ్వర్లు (లేటు), నివాసం: నాదెండ్ల గ్రామం మరియు మండలం, పల్నాడుజిల్లా **(ఆర్-7)**
2) నల్లమోతు లక్ష్మి, తండ్రి : వెంకటేశ్వర్లు (లేటు), నివాసం: నాదెండ్ల గ్రామం మరియు మండలం, పల్నాడుజిల్లా **(ఆర్-10)**

పై నెంబరు గల ఐ.ఎ. 1705/2023లో మీరు 7 మరియు 10 రెస్పాండెంట్లు అయివున్నారు. పై నెంబరు ఐ.ఎ. 1705/2023లో పిటీషనర్లు నల్లమోతు వెంకటేశ్వర్లుగారు చనిపోయినందున వారి వారసులైన నల్లమోతు రాఘవమ్మ, నల్లమోతు శ్రీలక్ష్మి, నెల్లూరి అరుణ మరియు మీ ఇరువురిని పై నెంబరు దావాలో ప్రతివాదులుగా చేర్పించమని కోరుచూ పై నెంబరు ఐ.ఎ. 1705/2023ని దాఖలు చేసినారు. సదరు ఐ.ఎ. 1705/2023లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టువారు మీకు పేపరు నోటీసు నిమిత్తమై పై నెంబరు ఐ.ఎ. 1705/2023 ది. 12-02-2024కి వాయిదా వేసినారు. సదరు తేదీన మీరు ఉదయం 10-00 గం.లకు పై కోర్టులో స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ వాదనలు ఏమైనా వుంటే శ్రీ కోర్టువారికి తెలుపుకొన గలరు. అలా చేయని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
వాయిదాతేది : 12-02-2024

ఇట్లు
ఎస్.సుధాకర్‌రెడ్డి,
అడ్వకేట్ అండ్ నోటరీ
స్థలం:చిలకలూరిపేట. **చిలకలూరిపేట.**
తేది:24-1-2024 సెల్ : **9490897827.**

Before The III Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 156 / 2023
Edulamudi Bala Jyothi - Claimant
Versus
1. Giridhar Bhanu Mahesh (Driver) and 2 others - Respondents
Notice
To,
R1. Giridhar Bhanu Mahesh, (Driver),
S/o **Giridhar Mahesh,**
R/o. 24-12-116/1, Nallacheruvu,
Indira Gandhi Nagar, Guntur.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే12-02-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.రమేష్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. **104/2023**
బిట్వీన్ :
నాదెళ్ళ పల్లవి ....వాది
మరియు
1. వంకాయల మురళి గోపాలకృష్ణా
2. వంకాయల జయంతిదేవి ... ప్రతివాదులు
1వ ప్రతివాది :వంకాయల మురళి గోపాలకృష్ణా, తండ్రి : పిచ్చయ్య డోర్ నెం. 11-34,35, ఓల్డ్ ఎస్‌బిఐ స్ట్రీట్, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.
2వ ప్రతివాది : వంకాయల జయంతిదేవి, భర్త: మురళి గోపాలకృష్ణా, డోర్ నెం. 11-34,35, ఓల్డ్ ఎస్‌బిఐ స్ట్రీట్, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీ పై దావా వేసివుండుట వలన మీరు స్వతహాగా గానీ, లేక మీతరఫు న్యాయవాది ద్వారా గానీ ది. 20-02-2024 న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచవలసినది. లేనియెడల మీకు పరోక్షముగా దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకోగలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయటమైనది.

ఆర్.సాంబశివరావు,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : **94404 38199.**

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. **1793/2023**
ఇన్ ఓ.యస్. నెం. **286/2023**
బిట్వీన్ :
జూలకంటి వెంకట దిలీప్ ... పిటీషనరు / వాది
వర్సెస్
తూబాటి నాగేశ్వరమ్మ, వగైరాలు .... రెస్పాండెంట్లు / ప్రతివాదులు
పేపరు నోటీసు
టు :
1) తూబాటి లాహరి, తండ్రి : లేటు వెంకటరావు, డోర్ నెం. 5-279, 4వ బ్లాక్, ఆర్టీసీ కాలనీ, చిలకలూరిపేట పోస్ట్, మరియు మండలం, పల్నాడుజిల్లా. **(ఆర్-2)**
2) తూబాటి మోహన్ తేజ, తండ్రి : లేటు వెంకటరావు, డోర్ నెం. 5-279, 4వ బ్లాక్, ఆర్టీసీ కాలనీ, చిలకలూరిపేట పోస్ట్, మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల ఐ.ఎ. 1793/2023లో మీరు రెస్పాండెంట్లు/ ప్రతివాదులై వున్నారు. సదరు పై నెంబరు ఐ.ఎ. 1793/2023లో మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు ఐ.ఎ. 1793/2023ను మీకు నోటీసు నిమిత్తమై పేపరు ద్వారా ది. 09-02-2024 ఉదయం 10-00 గం.లకు పై కోర్టులో ప్లీడరుగారి ద్వారా హాజరై మరియు స్వయంగా గానీ, హాజరై మీ వాదనలు ఏమైనా వుంటే శ్రీ కోర్టువారికి తెలియజేసుకొన గలరని, అలా చేయని యెడల సదరు పిటీషన్‌ను ఐ.ఎ. 1793/2023ని మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించ గలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదాతేది : 09-02-2024

ఇట్లు
ఎస్.సుధాకర్‌రెడ్డి,
అడ్వకేట్ అండ్ నోటరీ
స్థలం:చిలకలూరిపేట. **చిలకలూరిపేట.**
తేది:24-1-2024 సెల్ : **9490897827.**

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి



ప్రజాశక్తి-బెల్లంకొండ

సత్తెనపల్లిలో పని ముగించుకొని పిడుగురాళ్ల వెళుకు బైక్‌పై వెళుతున్న వ్యక్తిని చౌటపాపయపాలెం నుంచి బైక్ వస్తున్న చేవూరి నాగరాజు రాంగ్ రూట్‌లో అతివేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం బెల్లంకొండ అడ్డ రోడ్డు నుంచి సుమారు 100 మీటర్ల దూరంలో జరిగింది. ఈ ఘటనలో పిడుగురాళ్ల కు చెందిన షేక్ నన్నేసా (19) గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు బెల్లంకొండ ఎస్సై అమీర్ తెలిపారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం: 230/2022
ఇన్
ఓ.ఎస్.నెం: 107/2018
పువ్వాడ శ్రీనివాసులు .... పిటీషనర్/వాది
వర్సెస్
జీరగ గాంధీ చనిపోయినందున వారసులు...
1. కల్లం దైవ కృపారాణి మరియు ఇతరులు ఇద్దరు .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు,
1. కల్లం దైవ కృపారాణి
భర్త: లేట్ జీరగ గాంధీ,
వయసు: 35 సం॥, హిందూ, గృహిణి,
నివాసం: డోర్ నెం: 24-36-100.
16వ లైన్, వార్డు నెం: 41,
నల్లచెరువు, గుంటూరు పోస్ట్ అండ్ మండలం,
గుంటూరు జిల్లా.

పైన తెలిపిన దావా నెంబరులో ప్రతివాది అయిన జీరగ గాంధీ చనిపోయినందున ఆయన వారసులుగా ఆయన భార్య, పిల్లలను ఎల్ఆర్ఎస్‌గా చేర్చడమైనది. అందులో మీకు కోర్టు ద్వారా పంపిన సమన్లు నిరాకరించినందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. మీరు కానీ, మీ తరపు అడ్వకేట్ గానీ వాయిదా 07-02-2024 ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి ఎదుట హాజరై మీరు కానీ మీ తరపు అడ్వకేట్ గానీ మీకున్న అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల కోర్టు వారు మీ పరోక్షమందు ఉత్తర్వులు పాలించెదరని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
నామా సుబ్బారావు
పిటీషనర్ తరపు అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. **286/2023**
బిట్వీన్ :
జూలకంటి వెంకట దిలీప్ .... వాది
వర్సెస్
తూబాటి నాగేశ్వరరావు, వగైరాలు .... ప్రతివాదులు
పేపరు నోటీసు
టు :
1) తూబాటి లాహరి, తండ్రి : లేటు వెంకటరావు, డోర్ నెం. 5-279, 4వ బ్లాక్, ఆర్టీసీ కాలనీ, చిలకలూరిపేట పోస్ట్, మరియు మండలం, పల్నాడుజిల్లా. **(డి-2)**
2) తూబాటి మోహన్ తేజ, తండ్రి : లేటు వెంకటరావు, డోర్ నెం. 5-279, 4వ బ్లాక్, ఆర్టీసీ కాలనీ, చిలకలూరిపేట పోస్ట్, మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీరు 2, 3 ప్రతివాదులై వున్నారు. సదరు కేసులో మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు మీకు శ్రీ కోర్టువారు పేపరు నోటీసు నిమిత్తమై ది. 09-02-2024కి వాయిదా వేసియున్నారు. మీరు సదరు 09-02-2024న స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా కానీ ఉదయం 10-00 గం.లకు హాజరై మీ వాదనలు ఏమైనా వుంటే శ్రీ కోర్టువారికి తెలియజేసుకొనగలరు. అలా చేయని యెడల సదరు కేసును మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదాతేది : 09-02-2024

ఇట్లు
ఎస్.సుధాకర్‌రెడ్డి,
అడ్వకేట్ అండ్ నోటరీ
స్థలం:చిలకలూరిపేట. **చిలకలూరిపేట.**
తేది:24-1-2024 సెల్ : **9490897827.**

పేపర్ ప్రకటన
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇపి : 39/2023
ఇన్
ఓఎస్ :149/2021
నరాల అంజిరెడ్డి .... డిహెచ్ఆర్
వర్సెస్
బండారు రమణ .... జెడిఆర్
జెడిఆర్ చిరునామా:-
జెడిఆర్/బండారు రమణ తండ్రి
ఏడుకొండలు,హిందూ
వ్యాపారం, వయస్సు సుమారు 42సంవత్సరాలు,
నివాసం గంజనగుండ్ల, గుంటూరు నగరం,
ప్రస్తుత నివాసం ప్లాట్ నెంబర్ సి-9, ఇంటి నంబరు 3-16-716, ఎస్‌విఎన్ కాలనీ,
గుంటూరు నగరం & జిల్లా.

డిహెచ్ఆర్‌కి అనుకూలంగా 2021 డిసెంబర్ 01వ తేదీన 149/2021 సూట్‌లో మీకు వ్యతిరేకంగా జారీ చేసిన డిక్రీని సంతృప్తి పరచడంలో మీరు విఫలమైనప్పటికీ రూ.8,05,322 మీరు పేర్కొన్న జెడిఆర్ మరియు మీరు ఈ కోర్టు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పిటిషన్ షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని అమ్మకం, బహుమతి లేదా ఇతరత్రా బదిలీ చేయకుండా లేదా వసూలు చేయకుండా నిషేదించబడ్డారు మరియు నిరోధించబడ్డారు, మరియు అన్ని వ్యక్తులు, మరియు వారు కొనుగోలు, బహుమతి లేదా ఇతరత్రా వాటిని స్వీకరించకుండా నిషేదించబడ్డారు. పిటిషన్‌కు సంబందించి వాయిదా 02వ తేదీ ఫిబ్రవరి నెల 2024సం॥లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు నాటి వేలం పద్దతులను నిర్ణయించడానికి ఏర్పాటు చేయబడింది. లేనిచో మీ పరోక్షమందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ షేక్.యాసిన్‌బాషా**
తేది:24-01-2024 **డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9346513649

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు
ఇ.పి. **20/2023** ఇన్ ఓ.యస్.నెం. **142/2022**
మధ్య
వూట్ల రామారావు ...వాది / డిహెచ్ఆర్
వర్సెస్
గణేశుని హరిబాబు ... ప్రతివాది / జెడిఆర్
జెడిఆర్ :
గణేశుని హరిబాబు, తండ్రి వెంకటేశ్వర్లు, 52 సం॥లు, వ్యాపారం, విశ్వ బ్రాహ్మణ కాలనీ, పెదనందిపాడు రోడ్డు, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాది / జెడిఆర్ అయివున్నావు. శ్రీకోర్టువారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు 2-2-2024వ తేదీన వాయిదా వున్నదని తెలియజేయడమైనది. కావున వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకొన వలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడుని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 2-2-2024

డి.వి.నాగరాజు,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది,
చిలకలూరిపేట. సెల్ : 98493 61677

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-దుగ్గిరాల : మండలంలోని పేరుకలపూడి సమీపంలో 48 మద్యం సీసాలు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదే గ్రామానికి చెం దిన కుందేటి వెంకటేశ్వరరావును అదుపులో తీసుకున్నారు. పరిసర గ్రామాలలో అధికరేట్లకు విక్రయిసున్నారని, దీని విలువ రూ. 7, 200 ఉంటుందని ట్రైనీ డిఎస్పి, ఇంచార్జ్ ఎస్ఐ తెలిపారు.

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. **105/2023**
బిట్వీన్ :
చక్క లక్ష్మి నాగసరోజిని ....వాది
మరియు
వంకాయల జయంతిదేవి ... ప్రతివాది
ప్రతివాది :
వంకాయల జయంతిదేవి, భర్త: మురళి గోపాలకృష్ణా, డోర్ నెం. 11-34,35, ఓల్డ్ ఎస్‌బిఐ స్ట్రీట్, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీ పై దావా వేసివుండుట వలన మీరు స్వతహాగా గానీ, లేక మీతరఫు న్యాయవాది ద్వారా గానీ ది. 18-03-2024 న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచవలసినది. లేనియెడల మీకు పరోక్షముగా దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకోగలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయటమైనది.

ఆర్.సాంబశివరావు,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : **94404 38199.**

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. **22/2023** ఓ.యస్. నెం. **21/2020**
బిట్వీన్ :
తల్లం శ్రీమన్నారాయణ ... పిటీషనర్ / డిహెచ్ఆర్
మరియు
కొనకండ్ల కాశీరామారావు ... రెస్పాండెంట్/ జెడిఆర్
రెస్పాండెంట్/ జెడిఆర్ :
కొనకండ్ల కాశీరామారావు తండ్రి : పూర్ణచంద్రరావు, శ్రీ ధనలక్ష్మి జ్యూయలర్స్, డోర్ నెం. 15-71, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు అమలు పిటీషన్‌ను ఓ.యస్.నెం.21/2020లో పై కోర్టువారు జారీ చేసిన డిక్రీ బాకీని వసూలు చేసుకొన గలందులకు పై కోర్టులో పిటీషనర్ మీపై దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ పై మీకు ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల మీరు స్వయంగా గానీ, లేక మీ తరఫున న్యాయవాది ద్వారా గాని ది. 29-01-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు /అభ్యంతరాలు తెలియపరుచ్చకొనవలసినది. లేనియెడల మీకు పరోక్షముగా పై కోర్టువారు పై నెంబరు అమలు పిటీషన్‌ను తీర్మానించగలరని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియపర్చటమైనది.

ఆర్.సాంబశివరావు,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : **94404 38199.**

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. **185/2023**
బిట్వీన్ :
కొల కనకదుర్గాదేవి ....వాది
మరియు
చల్లా ప్చిఇరెడ్డి మరియు ఇతరులు ... ప్రతివాదులు
4వ ప్రతివాది :
ముదేల కోటిరెడ్డి, తండ్రి : వెంకటరెడ్డి, కరాలపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీ పై దావా వేసివుండుట వలన మీరు స్వతహాగా గానీ, లేక మీతరఫు న్యాయవాది ద్వారా గానీ ది. 18-03-2024 న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచవలసినది. లేనియెడల మీకు పరోక్షముగా దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకోగలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయటమైనది.

ఆర్.సాంబశివరావు,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : **94404 38199.**



వినుకొండ డిపోలో 'డ్రైవర్ డే'

ప్రజాశకి - వినుకొండ

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ వినుకొండ డిపో 'డ్రైవర్ డే' వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా డిపో మేనేజర్ బి. కోటేశ్వరరావు నాయక్ తెల్లవారు జామున డ్యూటీకి వెళ్లే డ్రైవర్లకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో ఎంతో జాగ్రత్త గా ఉంటూ ప్రయాణికుల ప్రాణాలను, కుటుంబాలను కాపాడే వృత్తి డ్రైవర్ దని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ శిక్షణ కల్గి, అత్యంత సురక్షితంగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు.



మున్సిపల్ కమిషనర్‌కు అర్జి ఇస్తున్న గిరిజన సంఘాల నాయకులు

జియో సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణములోని 32 వ వార్డు భావనారుషినగర్, ఎఎంజి దగ్గర సు గాలి కాలనీ నివాస ప్రాంతంలోని గల దుర్గమ్మ దేవాలయం పక్కన నివసిస్తున్న జల్లెడ రామ్మోహనరావు ఇంటి పైన జియో సెల్ టవర్ నిర్మాణం ఏర్పాటు చేస్తున్నారని దీనిని నిలుపు దల చేయాలని కోరుతూ బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావుకు వినతిపత్రం ఇచ్చినట్టు ఎపి గిరిజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బి శీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో వార్డు ప్రజలు, పలు సంఘాల నాయకులు ఈ నిర్మాణాలను అడ్డుకోవడం జరిగిందని అధికారులు ఈ విషయంపై స్పందించటముతో సెల్ టవర్ నిర్మాణం నిలుపుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు. నిర్మాణ పనులను ఆపినట్లే ఆపి గత రెండు రోజుల నుంచి అర్ధ రాత్రి సమయాల్లో పనులు చేస్తున్నారని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో చేనేత విభాగం పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల రీజినల్ కోఆర్డి నేటర్ ఎ.అన్నపు శెట్టి, బిత్ర నాగాంజనేయులు ఉన్నారు.

13 మంది పిల్లలకు ఒకేరోజు అరుదైన ఆపరేషన్

ప్రజాశక్తి - నరసరావుపేట



స్థానిక అంజిరెడ్డి హాస్పిటల్‌లో 13 మంది పిల్లలకు ఒకేరోజు అరుదైన కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోజుకి ఒకటి లేదా రెండు కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ చేయడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో ఒకేరోజు మా హాస్పిటల్లో 13 మందికి ఆపరేషన్ చేసి విజయవంతం అవటం చాలా ఆనందంగా ఉందన్నారు. విజయవంతంగా ఒకేరోజు 13 కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేసిన డాక్టర్ రాజేష్ కు ,వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. రాజేష్ మాట్లాడుతూ ఒకేరోజు 13 మంది పిల్లలకి కాక్ క్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇదే ప్రధమమని చెప్పారు. చాలా ఖర్చువుతుందని, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి చొరవతో ఆపరేషన్ ఖర్చులు కొంత సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మరి కొంత అంజిరెడ్డి హాస్పిటల్ ట్రస్ట్ ద్వారా చేసినట్లు చెప్పారు.

రేపటి రైతు ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ట్రాక్టర్, బైకు ర్యాలీలో భాగంగా ఈ నెల 26వ తేదీన పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ఆ ర్యాలీలు నిర్వహించనున్నారు. రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. నరసరావపేట లోని కోటప్ప కొండ రోడ్డులోని రైతు సంఘ కార్యాలయంలో ఈ మేరకు తీర్మానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు పరచకుండా మోసగిస్తుందని, వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ, సకల సంపదలను అంబానీ, ఆదాని తదితర కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని విమర్శించారు. అడ్డుగా ఉన్న చట్టాలను అడ్డగోలుగా మారుస్తూ, ప్రశ్నించిన వారి పైన కేసులు వేధింపులు సాగిస్తుందని, ప్రజాతంత్ర హక్కులను, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోదని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో సుమారు 1,50,000 మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారని, బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత శాతం ఆత్మహత్యలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.

స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, రైతు రుణ ఉపశమన చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని, వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జరిగే ఈ ర్యాలీ జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుంటుపల్లి బాలకష్ణ, ఏపూరి గోపాలరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, ఏఐటీయూసీ పల్నాడుజిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి. విజయకుమార్, కోశాధికారి డి. శివకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏ. లక్ష్మీశ్వర్ రెడ్డి ,ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ అధ్యక్షులు రెడ్ బాషా, కేఎన్పీఎస్ నాయకులు కృష్ణ, ప్రగతి శీల కార్మిక సమాఖ్య కంబాలకొండలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోట సాయి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, పిడిఎం నాయకులు రామకృష్ణ, మస్తాన్వలి, నరసరావుపేట మండల రైతు సంఘ కార్యదర్శి బండారుపల్లి నాగేశ్వరావు పెన్షనర్ల నాయకులు సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ

అంగన్వాడీల డిమాండ్లు సాధించాం

ప్రజాశక్తి - వినుకొండ

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు 11 ఇంటిలో 10 డిమాండ్లను సాధించగలిగామని అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి అన్నారు. 42 రోజుల అంగన్వాడి సమ్మె అనంతరం డిమాండ్లు సాధించుకున్న సందర్భంగా యూనియన్ పల్నాడు జిల్లా కోశాధికారి ప్రసన్న అధ్యక్షతన వినుకొండ సిపిఎం కార్యాలయంలో బుధవారం అంగన్వాడీ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ వర్కర్స్ విరమణ పొందిన తర్వాత ఇచ్చే 50 వేల రూపాయలను 1.20 లక్షలకు పెంపు, హెల్పర్లకు రూ.20 వేలు నుంచి రూ. 60 వేలు, పదోన్నతి సమయంలో హెల్పర్లకి టీచర్ల పోస్టుల భర్తీలో 42 50 సంవత్సరాలకు వయో పరిమితి పెంపు, ఇన్సూరెన్స్ సౌకర్యం , మట్టి ఖర్చులు కింద 20 వేల రూపాయలు తదితర డిమాండ్లను సాధించుకోవడం జరిగిందని తెలిపారు. పల్నాడు జిల్లా అధ్యక్షులు కే .హనుమంత్ రెడ్డి, సిపిఎం శావల్యాపురం మండల కార్యదర్శి కె.వి.ఆర్ మోహన్ చంద్, భువనగిరి వెంకటేశ్వర్లు, రైతు సంఘం వినుకొండ మండల కార్యదర్శి రాజారపు ముని వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు షేక్. మదర్ వలి , అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుంటూరు మల్లీశ్వరి

ఘనంగా బాలికా దినోత్సవం

ప్రజాశక్తి-నకరికల్లు

బాలిక సాధికారిత ద్వారానే దేశాభివద్ధి సాధ్యమని చేజర్ల ప్రధాన ఉపాధ్యాయులు షేక్ పాహిం తెలిపారు. స్థానిక చేజర్ల ఎస్ వి ఎస్ ఆర్ ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు ఆరోగ్యం, విద్యా సామాజిక ఎదుగుదల, భ్రూణ హత్యలు, తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సమా జంలో మహిళల అవసరం గురించి అవగాహన పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. బాలికలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పటాన్ మల్లిక, చెరుకూరి వెంకట్రావు వీర మోహన్ రావు ఏ సి హెచ్ వెంకటరావు , బత్తుల సుందర్ రావు, షేక్ గౌస్,ఎన్జీవో భారతి, రోజా పాల్గొన్నారు.



సర్టిఫికెట్లతో నకరికల్లులో చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు



బాలికల పురోభివృద్ధి దేశ ప్రగతి

ప్రజాశక్తి-పెదకూరపాడు

బాలికల పురోభివద్ధి జరిగితేనే దేశ ప్రగతి కూడా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ మున్ని, పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ అన్నారు. పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాలికల హక్కుల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయన్నారు. వాటిని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల టీచర్లు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



పెదపాలెంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

పెదపాలెంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - అచ్చంపేట

పెదపాలెంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో 8 గ్రామాల విద్యుత్ సమస్య తీరిందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. బుధవారం అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో 8 గ్రామాలకు లో ఓల్టేజ్ సమస్యలు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. రూ.4 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేష్ వల్ల మిట్టపాలెం, గ్రంథసిరి, వేల్పూరు, కొండూరు, అచ్చంపేట జగనన్న కాలనీ, రుద్రవరం, ఓర్వకల్లు గ్రామాలకు విద్యుత్ సమస్యలు తీరిపోయాయన్నారు. త్వరలోనే అచ్చంపేట, అత్తలూరు, చంద్రాజుపాలెం గ్రామాల్లో కూడా విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ మురళీకృష్ణయాదవ్ నెల్లూరు చంద్రబాబు పాల్గొన్నారు.అచ్చంపేట మండలంలోని చల్లగిరిగా చింతపల్లి పెద్దపాలెం కె.వి పాలెం గ్రామాలలో ఏర్పాటుచేసిన సచివాలయాలను సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అచ్చంపేట జడ్పీహెచ్ పాఠశాల ఆవరణలో నాలుగో విడత ఆసరా చెక్కులను డ్వాక్రా మహిళలకు అందజేశారు.



ఆసరా నాల్గో విడత చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రాష్ట్రంలో మహిళలకు మేలు చేసే వైసీపీ ప్రభుత్వం అని మోసం చేసే పార్టీ టిడిపి అని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పలు సచివాలయాల పరిధిలో వైయస్సార్ ఆసరా 4వ విడత పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణంలోని 539 గ్రూపులకు 3 కోట్ల 47 లక్షల రూపాయలను ఆసరా ద్వారా అందించారని పేర్కొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడి స్వశక్తితో ఎదగాలని విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ అన్నారు. తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో గతేడాది సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు జరిగిన కుట్టుశిక్షణ మొదటి బ్యాచ్ సభ్యులకు బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి తాడేపల్లి మహిళా నైపుణ్య కుట్టు శిక్షణా కేంద్రం ఆర్గనైజర్ గాదె సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలు కుటుంబంలో ఎంతో కొంత సంపాదించగలిగితే ఆ కుటుంబ సభ్యుల్లో గౌరవం పెరుగుతుందని చెప్పారు. బ్యూటిషియన్ కోర్సు, ఎంబ్రాయిడరీ తదితర వాటిల్లో విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం మధ్యతరగతి కుటుంబాలకు అందని ద్రాక్షగా మారిన నేపథ్యంలో మహిళలు అనేక రకాల వృత్తులు నేర్చుకుని రాణిస్తున్నారని చెప్పారు. ఎంబివికె బాధ్యులు గాయత్రి మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రాల ద్వారా మహిళలు సముచిత గౌరవం సమాజంలో పొందుతున్నారని, దానికి తానే ఉదాహరణ అని చెప్పారు.


సర్టిఫికెట్లు అందిస్తున్న నిర్వాహకులు, సభలో మాట్లాడుతున్న అతిథులు

తాడేపల్లి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కూడా అనేక కల్చరల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కోలాటం, జానపద నృత్యాలు, చిన్నారులకు డ్యాన్స్ శిక్షణ, పేదల విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ పాయింట్లు ఏర్పాటు చేసి విజ్ఞానం సుగంధాలు అన్ని ప్రాంతాలకు విస్తరించజేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు వివరించారు. శిక్షణా కేంద్రాల ద్వారా నేర్చుకుంటే నైపుణ్యం వస్తుందన్నారు. పట్టుదల, కృషితో ముందుకు సాగాలని కోరారు. అమరావతి ఐకాన్ బాధ్యులు యడ్ల బాలకృష్ణ మాట్లాడుతూ అనేక రకాల మోడల్స్ వచ్చిన నేపథ్యంలో వారికి మరింత డిమాండ్ పెరిగిందని, కుట్టుశిక్షణలో బాగా రాణించాలని కోరారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తాడేపల్లి ప్రాంతంలోని మహిళలకు హిమోగ్లోబిన్ రక్తపరీక్షలు త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. రూ.150కే అన్ని రకాల పరీక్షలు చేసే విధంగా రాజశేఖర్ ముందుకు రావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ అవకాశాన్ని తాడేపల్లి ప్రాంతంలోని మహిళలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాడేపల్లి మాజీ సర్పంచ్ డి.శ్రీనివాసకుమారి, వి.దుర్గారావు, ఎస్‌కె నాగూర్‌బి, సుజాత, ఆర్ఎంఎస్ కాలనీ కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, కుట్టుశిక్షణ నిర్వాహకులు వెంకటరత్నం పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదగాలి

పలుచోట్ల జాతీయ బాలికా దినోత్సవ ర్యాలీలు, అవగాహన సదస్సులు


మంగళగిరిలో విద్యార్థినులతో కలిసి కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్సీ



గుంటూరు సెయింట్ జోసెఫ్‌లో మాట్లాడుతున్న లీలావతి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం పలు విద్యా సంస్థల్లో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. లీలావతి మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఆడపిల్లలకు సాధికారత కల్పించడం అంటే సమాజాలను శక్తివంతం చేయడం అనే నినాదంతో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. బాల్యవివాహ నిరోధ చట్టం గురించి, పిఎన్‌డిటి యాక్ట్ గురించి, విద్యాహక్కు గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పానెల్ అడ్వకేట్ కట్టా కాళిదాస్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ సిస్టర్ సిన్సిఫ్రాన్సిస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్లో కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి హాజరనై మాట్లాడారు. 2008 నుండి ప్రతిఏటా జనవరి 24ను జాతీయ బాలికా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలికల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు ఎం.మల్లేశ్వరరావు, టి.శ్రీనివాసరావు, డి.నరసింహం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరం జెడ్‌పి పాఠశాలలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పి.బుజ్జిబాబు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించగా లైన్స్ క్లబ్ ఆఫ్ మహానగర్ విజయవాడ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, స్వీట్స్‌ను పంపిణీ చేశారు. బాలికలు అన్ని రంగాల్లో ఎదిగి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వక్తలు అభిలాషించారు. లైన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎన్.వి గుప్తా, సెక్రటరీ కె.ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కె.జోజప్ప ఇంటర్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందించారు. ఉపాధ్యాయులు కె.సుందర్రాజు, రామచంద్రారెడ్డి, కె.వి శ్రీనివాసరెడ్డి, డివి రమణమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

ఎస్‌వివి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.కృష్ణకుమారి హాజరై మాట్లాడారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తేదీని బాలికా దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. బేటి బచావో బేటి పడావో, దిశా, నిర్భయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వీయ రక్షణ కలిగి ఉండాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం పి.దేవరాజ్, ఎంపీ సుబ్బాయమ్మ, జాస్మిన్ రోజా, శివపార్వతి, రజిని, నాగలక్ష్మి, మంగమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం


పొనుగుపాడులో జెడ్‌పి పాఠశాలలో కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత హాజరయ్యారు. సచివాలయ మహిళా పోలీస్ వాత్సల్య, పాఠశాల హెచ్‌ఎం సాంబశివరావు. ఫాతిమా తదితరులు వివిధ అంశాలపై అవగాహన కల్పించారను. అంగన్వాడీ టీచర్స్ కె.విజయ, నవరాణి, లక్ష్మీ ప్రసన్న, మీరాభి, కోటమ్మ పాల్గొన్నారు.



చేబ్రోలులో ర్యాలీ


పొనుగుపాడులో ర్యాలీ


తాడికొండ


వడ్డేశ్వరంలో

ప్రజాశక్తి - చేబ్రోలు

చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో శేకూరులో ర్యాలీ చేశారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో సర్పంచ్ ఎం.శ్యామల మాట్లాడుతూ బాలికలందరూ బడిలో ఉండేలా చూడాలన్నారు. బాలికలపై వివక్ష, వేధింపులకు వ్యతిరేకంగా, వారి హక్కుల కోసం అందరం పని చేయాలని చెప్పారు. క్రాఫ్ కో-ఆర్డినేటర్ జి.వెంకయ్య మాట్లాడుతూ పౌష్టికాహార ప్రాధాన్యం, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి వివరించారు. బాలికలపై నేరాలు జరిగినప్పుడు డయల్ 100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. చేబ్రోలులోని మండల పరిషత్ ప్రాంగణంలో వాల్‌పోస్టర్‌ను ఎంపిడిఒ బి.బాబురావు, క్రాఫ్ ఆర్గనైజేషన్ సిఎస్‌డబ్ల్యూ అరుణ ఆవిష్కరించారు. ఇఒపిఆర్‌డి జి.శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఎపిఒ కె.ఆనందమోహన్, ఏవో ఉమాదేవి, మండల కో-ఆర్డినేటర్ జి.ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కెఎల్‌యులో అంతర్జాతీయ ఎడ్యుకేషన్ డే

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : అంతర్జాతీయ ఎడ్యుకేషన్ దినోత్సవాన్ని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో బుదవారం నిర్వహించారు. కెఎల్ అకడమిక్ స్టాఫ్ కాలేజ్, అంతర్జాతీయ సంబంధాల విభాగం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలెప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.క్రాంతి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సలహాదారులు జెన్‌టియు కాకినాడ ప్రొఫెసర్ డాక్టర్ ఎఎస్.ఎన్.చక్రవర్తి, పెరుజియా యూనివర్శిటీ ప్రతినిధి ప్రొఫెసర్ ఓస్వాల్డో గెర్వాసి, కోర్సిరా ప్రతినిధి రీజనల్ మేనేజర్ బిబిన్ శివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బి.క్రాంతి మాట్లాడుతూ నేటితరం నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని, ప్రతి నిత్యం టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతున్న నేపథ్యంలో నేర్చుకోవడానికి విరామం అనేదే లేదని అన్నారు. డాక్టర్ ఎఎస్.ఎన్.చక్రవర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, పథకాలను గురించి విద్యార్థులకు వివరించారు. ప్రొఫెసర్ ఓస్వాల్డో గెర్వాసి మాట్లాడుతూ అంతర్జాతీయ విద్యా గురించి వివరించారు. భోధనలో జనరేటివ్ ఎఐ గురించి వివరించారు. విద్యా రంగంలో మార్పులను కెఎల్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు వివరించారు. వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, అకడమిక్ స్టాఫ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.గోవర్ధిని, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికె.రామకృష్ణ, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్ పాల్గొన్నారు.

వెలగపూడిలో నేడు అమరావతి రైతుల శంఖారావం

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి ఉద్యమం ప్రారంభమై గురువారంతో 1500 కానుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అమరావతి రైతు ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) రాజధాని ప్రాంతం వెలగపూడి రైతు దీక్షా శిబిరంలో 'అమరావతి రైతు శంఖారావం' పేరుతో వివిధ కార్యక్రమాలు నిర్వహించనుంది. అమరావతి రాజధాని ఆవశ్యకతను వివరించడంతో పాటు వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న రాజధాని వినాశనకర విధానాలపై రైతులు, రైతు కూలీలు, మహిళలు నిరసన గళం వినిపించనున్నారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొంటారని జెఎసి బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జెఎసి కోరింది. ఈ మేరకు రాజధాని గ్రామాల్లో మైక్ ప్రచారం చేపట్టారు.

ఎఎన్‌యును సందర్శించిన ఫ్రాన్స్ అంబాసిడర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఇండియా లోని ఉన్న ఫ్రాన్స్ దేశానికి చెందిన అంబాసిడర్ క్యాంపస్ ఫ్రాన్స్ మేనేజర్ మెర్రిన్ రైఖాన్ బుధవారం సందర్శించారు. వర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఫ్రాన్స్‌లో భారతీయ విద్యార్థులకు ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్మెంట్ కోర్సుల్లో చదువుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తదనగుణంగానే స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంలో ఫ్రాన్స్‌తో వర్సిటీ ఎంఓయూ కుదుర్చుకునేందుకు ప్రాథమిక చర్చలు జరిగాయి. దీని ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు రెండు దేశాల విశ్వవిద్యాలయాల్లో చదువుకోవడం, పరిశోధనలు చేసుకునే అవకాశాలు ఉండేలా చర్చించారు. భారతీయ విద్యార్థులు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లకు ఉన్నత విద్య కోసం వెళుతున్న నేపథ్యంలో ఫ్రాన్స్‌లో ఉన్న అవకాశాలను రైఖాన్ వివరించారు. అక్కడి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొందాలని కోరారు. ఎఎన్‌యులో ఆన్‌లైన్‌లో బోధిస్తున్న ఫ్రెంచ్ భాషను విద్యార్థులు నేర్చుకుని అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో భారత్‌కు ఫ్రాన్స్ కూడా మంచి విద్యా, పరిశోధన భాగస్వామిగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఫ్రాన్స్ విశ్వవిద్యాలయాలతో ఎఎన్‌యుకు మధ్య ఒప్పందం కోసం పరిశీలన చేయాలని రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డిని వీసీ ఆదేశించారు. ఈ సందర్భంగా రైఖాను సత్కరించారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో బుధవారం రక్త పరీక్షలు చేశారు. హిమోగ్లోబిన్‌తో పాటు రక్తం గ్రూపును పరీక్షించి వారి ప్రోగ్రెస్ కార్డులో పొందుపరుస్తారని డాక్టర్ ఇందిరా తెలిపారు. హీమోగ్లోబిన్ తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి హిమోగ్లోబిన్ పెరిగేందుకు అవసరమైన వైద్యం అందిస్తామన్నారు. ప్రతి శుక్ర, శనివారాల్లో బాలబాలికల సామాజిక, శారీరక పెరుగుదల సమస్యలపై చికిత్సతో పాటు కౌన్సిలింగ్, రెఫెరల్ సేవలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.



రైల్వే గేట్‌మెన్‌పై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రైలు వచ్చే సమయంలో గేటు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన లెవెల్ క్రాసింగ్ గేటు మెన్ ను రైల్వే అధికారులు సస్పెండ్ చేసి స్టేషన్ సూపరింటెండెంట్ ను విచారణకు పిలిచారు. జనవరి22వతేదీన సికింద్రాబాద్ నుండి తిరువనంతపురం వెళుతున్న శబరీ ఎక్స్ప్రెస్ వెళ్లే సమయంలో సత్తెనపల్లి రైల్వేస్టేషన్ పరిధి లో ఉన్న ఎల్ సీ గేటు నెం 34ను గేటు మెన్ గేటు వేయకపోవడంతో లోకో పైలట్ గమనించి రైలు ను నిలిపి వేసాడు. గేటు మెన్ రాజశేఖర్ గేటు వేయలేదని గమనించి పెదకూరపాడు స్టేషన్ మాష్టర్ కు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంలో రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. లోకో పైలట్ ఫిర్యాదు మేరకు గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ రామకష్ణ గేట్ మెన్ రాజశేఖర్ ను సస్పెండ్ చేశారుఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న స్టేషన్ సూపరింటెండెంట్ ను డిఆర్ఎం విచారణకు పిలిచారు. ఇటీవల తరచూ రైలు ప్రదాలు జరుగుతున్న నేపథ్యంలో రైల్వే ఉన్నతాధికారులు గేటు వేయని విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. రైల్వే సేఫ్టీ అధికారులు విచారణ చేస్తున్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ జగన్మోహన్ రెడ్డి

కొండవీడు ముక్కు చెవి గొంతు హాస్పిటల్‌లో రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

హాస్పిటల్ స్థాపించిన దగ్గర నుండి 23 ఏళ్లుగా జాతీయ పర్వదినాలైన గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం, గాంధీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని కొండవీడు ముక్కు చెవి గొంతు హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గుంటూరు రోడ్డులోని హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముక్కు చెవి గొంతు వ్యాధులతో పాటు బిపి, షుగర్, జలుబు దగ్గు వంటి సాధారణ వ్యాధులకు సైతం ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామన్నారు. వినికిడి యంత్రాల అవసరమైన వారికి రాయితీపై అందజేస్తామన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని పల్నాడు జిల్లా ప్రజల సద్వినియోగం చేసు కోవాలని కోరారు.



రక్త దానం చేస్తున్న మేనేజర్ టి.వీరేంద్ర కుమార్

ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 30వ వర్ధంతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాజీ మంత్రి సంగం డైరీ వ్యవస్థాపకులు ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి 30వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పల్నాడు రోడ్డులోని పాల శీతలీకరణ సెంటర్ లో బుధవారం రక్త దాన శిబిరం ఏర్పాటు చేసినట్లు మేనేజర్ టి.వీరేంద్ర కుమార్ తెలిపారు. నరసరావుపేట ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్ కె. రాంబాబు హాజరై ప్రారంభించారు. పల్నాడు బ్లడ్ బ్యాంక్ అధినేత కె.జానకిరమయ్య, సంగం డైరీ పాలకవర్గ సభ్యులు కె.జగన్మోహనరావు, జి.ఆంజనేయులు, పి.శేషగిరికుమారి, మేనేజర్లు నాగప్రభు, రంగారావు, సురేష్, గోపి రూటు సూపర్ వైజర్లు, డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలో వినూత్నంగా చేపట్టిన 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమానికి స్పందన రావడంతో పాటు సత్ఫలితాలను వస్తున్నట్లు కలెక్టర్ శివశంకర్ చెప్పారు. బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాత్రికేయ ప్రతినిధుల మధ్య తొలిసారిగా నిర్వహించిన కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి సుమారు 12 మంది డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి ఫోన్ చేసి వారి సమస్యలను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అందులో 8 మంది ఓటర్లుగా తొలగింపు గురించి,ఒకరు డబుల్ ఎంట్రీలు మరొకరు, ఓటరుగా చేర్పు గురించి మరో ఇద్దరు ,ఎన్నికలయేతర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పం దించిన కలెక్టర్ ఎన్నికలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం పాల్గొన్నారు.

అవయవ దానంతో మరణించినా జీవించినట్లే

అవయవ దానం చేయడం ద్వారా మరణించినా జీవించినట్లేనని కలెక్టర్ శివ శంకర్ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని తపాలా శాఖ కార్యాలయం వెనుక ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో అవయవదానంపై అవగాహన సదస్సు,మహిళల (ఆర్థిక) సమస్యలపై అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి, విశ్రాంత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపి నాయక్, విశాఖపట్నం సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ (ఛైర్ పర్సన్ స్పెక్ట్) గూడూరు సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీలలో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఈపూరు : ఈనెల 23వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ మైదానంలో మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన నెట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, నెట్ బాల్ పురుషుల విభాగం పోటీలలో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు కె భాను ప్రకాష్, కె ప్రవీణ్, ఎస్ రవితేజ, జి సాల్మన్ రాజు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ డా.చుండు వెంకట్రావు తెలిపారు. విద్యార్థులు ఆల్ ఇండియా నెట్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ఆల్ ఇండియా పోటీలకు కె దుర్గాప్రసాద్ ఎంపికయ్యాడని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్, ఎం దాసు, సిహెచ్ అరవింద్, షేక్ బాజీ అభినందించారు.

పరిటాల రవీంద్రకు టిడిపి నివాళి

ప్రజాశక్తి - నరసరావుపేట : పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట టిడిపి పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రాయలసీమలో బడుగుల బతుకు పోరాటానికి బసటగా నిలిచిన మహనీయునిగా పరిటాల రవి అని అన్నారు. నాయకులు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మేత కోటి రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమి రామిరెడ్డి,రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి వనమా శివ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనుచరుల నుండి ప్రాణహాని

విజయసాయిరెడ్డికి వైసికికి అధికార పార్టీకి చెందిన వ్యక్తి వీడియో సందేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరుల నుండి ప్రాణహాని ఉందని, హతమార్చేందుకు రెక్కీ నిర్వహించడమే కాకుండా ఇంటి పరిసరాల్లోకి వచ్చి దుర్భాషలాడుతున్నారని అధికార పార్టీకి చెందిన గునపాటి వెంకటేశ్వరరెడ్డి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి పంపిన సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో బుధవారం హల్‌చల్ చేసింది. దీనిపై బాధితుడు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2015 లో రావిపాడు గ్రామ పంచాయతి పరిధిలో 41 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశానని, దాని పక్కనే ఉన్న మరో 41 సెంట్ల స్థలాన్ని ఎమ్మెల్యే అనుచరులు నరసరావుపేట మండలంలోని బసికాపురం గ్రామానికి చెందిన వంపుగుడి జాన్, మరికొందరు కొనుగోలు చేశారని చెప్పారు. అయితే, తన 41 సెంట్ల స్థలాన్ని కూడా మార్కెట్ ధరకు కాకుండా వారు నిర్ణయించిన తక్కువ ధరకే విక్రయించాలని తనపై ఒత్తిడి చేశారని అన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యేను సంప్రదించగా మార్కెట్ ధరకు సంబంధం లేకుండా ప్రక్క స్థలం కంటే కొంత మొత్తం అదనంగా చెల్లిస్తారని, విక్రయించాలని చెప్పారన్నారు. తాను ఒప్పుకొకపోవడంతో ఎమ్మెల్యే మాటను ధిక్కరిస్తావా అంటూ జాన్, మరికొందరు తనను బెదిరించారని, హతమార్చేందుకు రెక్కీ నిర్వహించారని భయపడి ఇంటి నుండి బయటకు రావడం లేదని మీడియా ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. ఇటీవల ఎమ్మెల్యే వ్యతిరేక వర్గాన్ని తాడేపల్లికి పిలిచి ఎమ్మెల్యే వలన ఏమైనా సమస్యలు ఉంటే తనకు చెప్పాలన్న ఎంపి విజయసాయిరెడ్డి సూచన మేరకు అక్రమార్కులకు ఎమ్మెల్యే అండగా ఉన్నారని చెప్పానని, ఇది మనసులో పెట్టుకొని జాన్ , స్థలంలో ఫెన్సింగ్ తొలగించిదున్నారన్నారు. వేరే స్థలానికి సంబంధించిన వివాద ం నేపథ్యంలో రూ 23 లక్షలు ఎమ్మెల్యే వద్ద ఉన్నాయని, అవి ఇవ్వడం లేదని అన్నారు. పార్టీకి విరాళంగా రూ.3.50 లక్షలు ఇచ్చానని చెప్పారు.ఒకే సామాజిక వర్గం అయినప్పటికీ సొంత పార్టీ వారు ఎటువంటి సహాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫీ వీడియోపై పలువురు విలేకరులు ఎమ్మెల్యేని వివరణ కోరగా స్థల వివాదం పంచాయితి తన దగ్గరకు వచ్చిందని, ఇరు వర్గాలతో మాట్లాడినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని చెప్పారు. పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని వారికి సూచించానని అన్నారు. తనపై అసత్య ప్రచారాలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరెడ్డి

వ్యవసాయ కూలీల ఆటో బోల్తా

- ఇద్దరి పరిస్థితి విషమం
- ఎనిమిది మందికి గాయాలు
- లచ్చంబావి సమీపంలో ఘటన

ప్రజాశక్తి - మాచర్ల

మండలంలోని లచ్చంబావి గ్రామ సమీపంలో వ్యవసాయ కూలీలను తరలిస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. అందులో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితుల కథనం ప్రకారం రోజు మిర్చి కోతలకు మాచర్ల పట్టణంలో నుండి మండలంలోని లచ్చం భాయ్ గ్రామ సమీపంలోని పొలాలకు ఆటోలో వెళుతున్నారు బుధవారం కూడా స్థానిక ఎనిమిదో వార్డు రైలు కట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న మహిళలు 10 మంది ఆటోలో లచ్చంబావి గ్రామ సమీపంలోని పొలానికి మిర్చి కోతలకు వెళ్లారు సాయంకాలం తిరుగు ప్రయాణంలో ఉండగా ఆటో బోల్తా పడి ఎనిమిది మందికి గాయాలయ్యాయి అందులో నిర్మల కుమారి నాగలక్ష్మి లకు తలకు గాయాలవడంతో వారి ఇరువురిని మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట తరలించారు మిగిలిన మరియమ్మ మరో ఐదుగురికి మాచర్ల ప్రభుత్వాసుపత్రిలోనే చికిత్స జరుపుతున్నారు. డ్రైవర్ నాగరాజుకు కూడా స్వల్ప గాయాలయ్యాయి అతనిది మాచర్ల పట్టణమే ఆటో కూడా మాచర్లదే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు



విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - మాచర్ల

2024-2025 సంవత్సరానికి గాను ఏపీ సిపిడిసిఎల్ సంస్థ ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు మరియు రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ ఈనెల 29, 30, 31వ తేదీలలో జరగనున్నదని విద్యుత్ సబ్ డివిజన్ ఈ ఈ హరిబాబు తెలిపారు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసే ప్రజాభిప్రాయ సేకరణ కేంద్రంలో పై అంశాలపై అభిప్రాయాలను తెలియజేయవచ్చని, విద్యుత్ శాఖ నియంత్రణ మండలి వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ,2 గంటల నుండి 4:30 గంటల వరకు అభిప్రాయం సేకరణ జరుగుతుందని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించటంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు విమర్శించారు. వినుకొండ నియోజకవర్గ ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడు వినుకొండ పట్టణంలో జరిగిన ర్యాలీ అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన మహా ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కరెంటు చార్జీల బిల్లు పట్టుకుంటే కరెంటు షాక్ కొట్టే విధంగా కరెంటు బిల్లులు వస్తున్నాయని, ఆర్టీసీ బస్సు చార్జీలు విపరీతంగా పెంచారని రాష్ట్రంలో ప్రజలపై ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను, రిజిస్టర్ చార్జీల పన్ను, ఏ రాష్ట్రంలో లేని విధంగా పెట్రోల్ డీజిల్ రేట్లు మన రాష్ట్రంలో పెంపుదల విపరీతంగా జరిగిందని విమర్శించారు.అనంతరం సమస్యల వినతిపత్రాలను ఇన్చార్జి డిప్యూటీ తహశీల్దార్‌కు సమర్పించారు.

'కార్మికుల పక్షాన నిలబడింది టిడిపియే'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కార్మికుల కష్టాలను గుర్తించింది కార్మికుల పక్షాన నిలబడింది తెలుగుదేశం పార్టీ అని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని పిల్లుట్ల రోడ్డు నందు గల షాది ఖానా నందు టిఎన్టియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు రఘురాం రాజు మాట్లాడుతూ కార్మికుల చైతన్య కోసమే ఈ బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కార్మికులకు పని లేకుండా పోయిందని 64 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కార్మికులకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉండేవని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల 50 వేల మంది డ్రైవర్లు ఉంటే కేవలం రెండున్నర లక్షల మందికి 10000 పథకాల ద్వారా అందిస్తున్నారని అన్నారు డీజిల్ రేట్లు తగ్గించడం లేదని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ

గుంటూరులో రేపు వాహన ర్యాలీ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 26న ట్రాక్టర్, బైకు ర్యాలీలు నిర్వహించనున్నట్లు కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు తెలిపారు. రిపబ్లిక్ డే సందర్భంగా గుంటూరులోని కాసు బ్రహ్మానందరెడ్డి స్టేడియం నుండి చుట్టగుంట సెంటర్ వరకు నిర్వహించే ర్యాలీలో అన్ని రంగాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఫిరంగిపురంలోని అల్లంవారిపాలెంలో బుధవారం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేస్తోందని, వ్యవసాయంతోపాటు దేశ సంపదనే కార్పొరేట్లకు అప్పగి స్తోందని విమర్శించారు. వారికి అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారని, ప్రశ్నించిన వారిపై కేసులు, వేధింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ క్రమంలో రాజ్యాంగ ఉల్లంఘనకూ పాల్పడుతోందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్లలో సుమారు లక్షన్నర మంది రైతులు ఆతహ్మత్య చేసుకున్నారని, బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్యలు 26 శాతం పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, రైతు రుణ ఉపశమన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాచాలని, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని కోరారు. ఈ అంశాలపై నిర్వహించే ర్యాలీని ప్రజలంతా జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, రైతు, కౌలురైతు సంఘం నాయకులు సిహెచ్.వెంకటేశ్వర్లు, ఎ.అంకమ్మరావు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న రామాంజనేయులు, నరేంద్రకుమార్

405 మందికి వైద్యసేవలు

ప్రజాశక్తి - చేబ్రోలు

మాజీ మంత్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 30వ వర్ధంతి సందర్భంగా స్థానికి టిడిపి కార్యాలయం వద్ద బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డివిసి హాస్పిటల్ - రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే డి.నరేంద్రకుమార్, టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూర్ల రామాంజనేయులు ప్రారంభించారు. అనంతరం వైద్యులు 405 మందికి పరీక్షలు చేసిన ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డివిసి హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ల జ్యోతిర్మయి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ నవీన్, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

స్థానిక టిడిపి కార్యాలయంలో వీరయ్య చౌదరి, పరిటాల రవీంద్ర వర్ధంతిని నర్విహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.

పేదల్ని కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి - మంగళగిరి, తాడికొండ

పేదలందరూ కోటీశ్వరులుగా చేయడమే ఆంధ్ర రాష్ట్ర సమితి (ఎఆర్ఎస్) పార్టీ ఏకైక లక్ష్యంతో పనిచేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు అన్నారు. తాడికొండ మండలంలోని నిడుముక్కల నుండి మంగళగిరిలోని చిల్లపల్లి నాగేశ్వరావు కళ్యాణ మండపం వరకూ బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎఆర్ఎస్ లక్ష్యాలను వివరించారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో తమ పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రకటించామని, తాను మంగళగిరి నుండి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. పలువుర్ని ఆ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పారు. కార్యక్రమంలో బాషా, ఎస్‌కె గౌస్, గోపి పాల్గొన్నారు. తొలుత తాడికొండలోని బస్టాండ్ వద్ద విలేకర్లతో కోటేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్రంలో రెండు సామాజిక తరగతుల వారే అధికారంలోకి వస్తున్నారని, సామాజిక న్యాయం అన్ని వర్గాలకు చేరువ కావాలని అన్నారు.

నిడమర్రులో 28న ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-మంగళగిరి

మానవ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన మండలంలోని నిడమర్రులోని హైస్కూల్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వంగర సురేష్ కుమార్ బుధవారం తెలిపారు. శిబిరానికి అన్ని రకాల వైద్య నిపుణులు పాల్గొంటారని, మంగళగిరి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదలకు సంపూర్ణ ఆరోగ్యం కోసమే సురక్ష క్యాంపులు

ప్రజాశక్తి - తెనాలి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి, జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ అన్నారు. స్థానిక ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎమ్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. పేదల సంపూర్ణ ఆరోగ్యమే పరమావధిగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తోదన్నారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తోందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరాన్ని ఒకటవ వార్డు కౌన్సిలర్ జి.సురేంద్ర, మున్సిపల్ ఏసిపి సుధాకర్ పరిశీలించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.హెలెన్ నిర్మల, డాక్టర్ వి.మోనికా కుమార్, డాక్టర్ వి.లిఖిత, డాక్టర్ టి.వినీల్, డాక్టర్ ఉషారాణి వైద్య సేవలు అందించారు. ఆరోగ్య సిబ్బంది




మందులు అందిస్తున్న నోడల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ

జె.శ్యామ్, ఎ.బాలచంద్రమౌళి, ఎం.ఆశీర్వాదం, ఎస్.ఉమాకాంత్, వి.పున్నారెడ్డి, బి.మల్లేశ్వరరావు, షేక్ నవీద్, ఎన్.బేబీ, వి.అనిత, ఎ.శివకుమార్, వి.నాగేశ్వరరావు, సుబ్బారావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకే వైఎస్ఆర్ ఆసరా

ప్రజాశక్తి - తెనాలి

మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు వైయస్సార్ ఆసరా పథకం ద్వారా ప్రభుత్వం పొదుపు సంఘాలకు చేయూతనిస్తోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట రామకష్ణ కవి కళాక్షేత్రంలో బుధవారం వైఎస్ఆర్ ఆసరా పథకం నాలుగవ విడత పంపిణీ



ఆసరా చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పట్టణంలోని 40 వార్డుల పరిధిలో 1498 స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.11.96 కోట్లు చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలకు భిన్నంగా వైసిపి ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందన్నారు. మహిళల ఆర్థిక స్థిరత్వమే లక్ష్యంగా పొదుపు సంఘాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీతో పాటు రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమం కోరి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ టి.రాధిక, కమిషనర్ ఎం.జస్వంత్‌రావు, వైస్ చైర్మన్ ఎ.నాగవేణి, మెప్మా సిఎంఎంఓలు మాధవరావు, అరుణ కుమారి, సిఆర్పీలు పాల్గొన్నారు.

కాకుమాను శంకరుని ధర్మసత్ర నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బోస్ రోడ్డులోని కాకుమాను శంకరుని ధర్మసత్రం నూతన భవనాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ బుధవారం ప్రారంభించారు. ఇతర ప్రాంతాల నుంచి తెనాలి వచ్చి వెళ్లే వారికి వసతి సౌకర్యాలు నిమిత్తం కాకుమాను శంకరుడు 1898లో ఏర్పాటు చేసిన ధర్మసత్రం ఇప్పటివరకు పాత భవనాలలోనే కొనసాగింది. అప్పటినుంచి సత్రంలో పేదలకు అన్నదానం, వస్త్ర దానం, పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. తాజాగా సత్రానికి నూతన భవనాన్ని ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కాకుమాను శరత్‌బాబు నిర్మించారు. భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకుమాను శంకరుని ధర్మసత్రం ఎంతో ప్రాచుర్యం పొందిందని, మరింతగా సేవలు విస్తృతం చేసేందుకు వంశీయులు చేసిన అభివృద్ధిని ప్రశంసించారు. కార్యక్రమంలో కె.శరత్‌బాబు, డిఈఈ జనార్ధనరావు,



శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే తదితరులు

కార్యనిర్వహణాధికారి ఎం.పానకాలరావు, ఎం.శ్రావణ్‌కుమార్, వి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ కె.శివరామకృష్ణ ప్రసాద్, జై శ్రీనివాస్, ఆర్.బ్రహ్మం, సిహెచ్ సతీష్, కె.నరేంద్ర పాల్గొన్నారు.



చెక్కు అందచేస్తున్న ప్రతీష

వీధి బాలల ఆశ్రమానికి ఆర్థిక సహకారం

ప్రజాశక్తి-గుంటూరు

బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రవీంద్రనగర్ మాతృశ్రీ చిల్డ్రన్ హోమ్ (వీధి బాలల ఆశ్రమ)కు రూ.లక్ష ఆర్థిక సహకారాన్ని ట్రస్టీ పి.ప్రతీష బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరాదరణకు గురైన వీధి బాలలను చేరదీసి 15 ఏళ్లుగా భోజన, వసతి సదుపాయాలతో పాటు చదువుకునే అవకాశాలు కల్పించడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు నడింపల్లి జానకి శైలజ విజయప్రసాద్, జీవన్‌కాంత్, మురళీధర్ పాల్గొన్నారు.



ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల కేంద్రమైన చేబ్రోలులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశంలో బుధవారం నిర్వహించారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యసేవలు, సదుపాయాలు తదితరాలపై చర్చించారు. రికార్డులను పరిశీలించారు. ఎంపిపి కె.సాహితి కిరణ్, సర్పంచ్, వినీతరాణి వైద్యాధికారులు అబ్రహం లింకన్, శైలజా, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరండి

ప్రజాశక్తి-మంగళగిరి

గుంటూరులో శుక్రవారం నిర్వహించే ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి మంగళగిరి నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులు పెద్దఎత్తున హాజరుకావాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు సంకా బాలాజీ గుప్తా కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు ఏటుకూరు రోడ్డులోని వివాహ కన్వెన్షన్‌లో జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ మంత్రి టిజి వెంకటేష్, మహాసభ మాజీ అధ్యక్షులు జె.వెంటేశ్వర్లు, పి.సుబ్బరాయుడు, పొలిటికల్ అడ్వైజర్ జేఏసీ, ఆర్యవైశ్య ప్రముఖులు అంబిక కృష్ణతోపాటు రాష్ట్రం నుండి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

టిజెపిఎస్‌లో రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజీలో శుక్రవారం ఉదయం 10 గంటలకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ ఎబిపి మనోహర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 26 వ తేది తప్పనిసరిగా పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నామని, కళాశాల స్థాపించి 52 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది కూడా కళాశాల పూర్వ విద్యార్థుల వచ్చి తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మధ్యాహ్నం అందరికీ భోజన వసతిని కళాశాలే ఏర్పాటు చేస్తుందని, పూర్వవిద్యార్థులంతా హాజరవ్వాలని కోరారు.


విజేతలకు బహుమతులు అందచేస్తున్న ప్రిన్సిపాల్, డైరెక్టర్

ఆర్‌విఆర్‌లో బాలికా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

బాలికలు వారి కలలను సాకారం చేసుకోవటానికి సహకారం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 'డిజిటల్, మనతరం -మనకాలం, ఇప్పుడు మన హక్కులు, మన భవిష్యత్తు' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రోత్సాహక నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. మహిళా సాధికారత, లింగ సమానత్వం ప్రోత్సహించిప్పుడే స్త్రీలు తమ శక్తి సామర్థ్యాలతో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఉమెన్స్ వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ రాధారాణి,, అధ్యాపకులు పాల్గొన్నారు.



సమావేశంలోమాట్లాడుతున్న సుమిత్రాదేవి

డిఎ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం జిల్లా కార్యవర్గం సమావేశం స్థానిక నగరంపాలెంలోని సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సుమిత్రాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 3 డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని, 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్ బకాయిలు, రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించాలని కోరారు. జిల్లా మహిళా విభాగం సహాధ్యక్షులు హేమలత మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో కోశాధికారి శేషుకుమారి, ఉపాధ్యక్షులు మల్లీశ్వరి, జిల్లా సంయుక్త కార్యదర్శి లీలాబాయి, పద్మజ, రోజారాణి పాల్గొన్నారు.

చిత్తడి నేలలను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

ఉప్పలపాడు పక్షుల సంరక్షణ కేంద్రం వద్ద బుధవారం చిత్తడి నేలల సంరక్షణ ప్రదర్శన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్‌కోర్ జిల్లా సమన్వయకర్త ఎస్.కె.గౌసుల్ మీరా చిత్తడి నేలల సంరక్షణపై జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లాలో కంతేరు, ఉప్పలపాడు పాఠశాలల నుండి 130 మంది విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిత్తడి నేలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ప్లాస్టిక్ క్యారీ బాగులను ప్రతి ఒక్కరూ నిషేధించాలని చెప్పారు. కార్యక్రమంలో ఉర్దూ డిఐ ఎమ్‌డి.ఖాసిం, ఉప్పలపాడు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం నాగేశ్వరరావు, ఉప్పలపాడు సంరక్షణ కేంద్రం చైర్మన్ అనిల్ ఎపిఎన్‌జిసి డిఒ శివకుమార్, ఉపాధ్యాయులు అప్పారావు, శివశంకర్, ధనయ్య, గంగాధర్, శాంతిప్రియ, బాబురావు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారి, తదితరులు

27 నుండి గుంటూరు కళాపరిషత్ నాటకోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు



వివరాలు వెల్లడిస్తున్న మల్లికార్జునరావు, నాయుడుగోపి తదితరులు

గుంటూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 27, 28, 29 తేదీల్లో గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 26వ వార్షిక నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాపరిషత్ అధ్యక్షులు వి.వి.మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు నాయుడు గోపి, ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాటకోత్సవాల వివరాలు వెల్లడించారు. మూడ్రోజులపాటు ప్రతి రోజూ 3 చొప్పున మొత్తం 9 నాటికలు ప్రదర్శించబడతాయన్నారు. సమయ పాలనకు పెట్టింది పేరైన గుంటూరు కళాపరిషత్ ఈ ఏడాది ప్రతి రోజూ సాయంత్రం 6.15 గంటలకు ప్రదర్శనలు ప్రారంభం అవుతాయని చెప్పారు. 1997లో కళ ప్రజల కోసం అనే స్ఫూర్తితో గుంటూరు కళాపరిషత్ ఏర్పాటు చేసి, 25 ఏళ్లుగా నాటకోత్సవాలు నిర్వహిస్తూ, ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్రవేసిందని, ఈ ఏడాది కూడా పేరొందిన నాటికలను ప్రదర్శించటానికి అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. కావున కళాభిమానులు, నగర ప్రజలు ఈ నాటికలను ఆదరించాలని కోరారు. సమావేశంలో కళాపరిషత్ గౌరవాధ్యక్షులు వి.తాండవకృష్ణ, ఎ.శివ, పి.శివరామకృష్ణ, షేక్ సైదా, ఎ.సుబ్బారావు, ఆర్.ఆంజిబాబు పాల్గొన్నారు.

ఓటు విలువను తెలియజెప్పేందుకు టుకె రన్

ప్రజాశక్తి - తెనాలి



2కె రన్ ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో విలువైనదని సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కె రన్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీలో ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుకు అర్హులేనని, ఓటర్ నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఓటర్ దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేసేందుకు 2కె రన్ నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.జస్వంత్‌రావు, తహశీల్దార్ కె.రవిబాబు, డీఎవో వెంకటస్వామి, అసిస్టెంట్ సిటీ ప్లానర్-2 ఎల్.సుబ్బారావు, ఎంహెచ్‌ఓ డాక్టర్ కె.హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామీణ ప్రాంతం యువకుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ అన్నారు. నియోజకవర్గం స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలలను నరసరావుపేటలోని శంకర భారతిపురం జెడ్‌పి పాఠశాల క్రీడా ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన జెసి మాట్లాడుతూ యువతలో క్రీడా ఆసక్తి కలిగించేలా రూ.1206 కోట్లతో క్రీడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామ స్థాయి, మండల స్థాయి పోటీలు పూర్తయ్యాయని, బుధవారం నుండి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న జెసి బాగా రాణించి రాష్ట్రస్థాయి పోటీల్లోనూ గెలవాలని ఆకాంక్షించారు.



విజ్ఞాన్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు


రక్తదానం చేస్తున్న విద్యార్థులు

రక్తదానం ప్రాణదానంతో సమానమని గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్ కుమార్ అన్నారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం ఎన్ఎస్ఎస్ విభాగం, జిజిహెచ్, నీడ్స్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉందని తెలిపారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు మిత్రులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48 గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని, కావున రక్తదానం పట్ల అపోహలు వీడాలని కోరారు. అనంతరం 500 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్‌పై వివిఐటిలో సదస్సు

ప్రజాశక్తి - తెనాలి



డాక్టర్ సుధీర్‌నాథ్ బుడ్డిని సత్కరిస్తున్న వివిఐటి బృందం

భవిష్యత్తులో భవన నిర్మాణానికి సంబంధించి 'బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్' అంశంపై అవగాహన సదస్సు పెదకాకాని మండలం నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వివిఐటి) కళాశాల బుధవారం నిర్వహించారు. కళాశాలకు చెందిన సివిల్ ఇంజినీరింగ్ నిర్మాణద్రష్ట విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో ముఖ్యవక్తగా ఆస్ట్రేలియాకు చెందిన ఏసీఈబీఐఎం సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ డాక్టర్ సుధీర్‌నాథ్ బుడ్డి పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణాల్లో భవిష్యత్తులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రానుందన్నారు. నిర్మాణంలో అనవసర వ్యయాలను తగ్గించి నాణ్యతకు పెద్దపీట వేసేందుకు సాంకేతికత దోహదం చేస్తుందని చెప్పారు. సాంకేతికత ద్వారా నిర్మాణ రంగంలో కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించవచ్చని, డిజైన్ దశలో విద్యుత్, నీటి వినియోగం కూడా తగ్గించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం సుధీర్‌నాథ్ బుడ్డిని సత్కరించింది. ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ కుమారస్వామి, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీధర్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.